# ప్రేమ లేఖ

"కన్నీటికలం"

"వెళ్ళొస్తాను శ—!" అని బండెక్కావు నువ్వు. నిశ్చేష్టుడయ్యాను నేను. నిజమేనా నువ్వెళ్ళిపోవడం? ఏదో కలకామాదదూ?

గుఱ్ఱాన్ని కొరడాతో ఒకటి గట్టిగ కొట్టి, కులాసాగా ఈలవేస్తూ భయంకరంగ బండి చక్రాల్ని చప్పుడుచేస్తూ నిన్ను తీసుకుపోతూవుంటే, నా హృదయం ఏదో చెప్పలేని ఆ వేదనతో చాల బాధపడింది. ఎందుకిబాధ? నువ్వెవరు? యింతకుముందు ఎందరు చెప్పలేదు వెళ్ళివస్తానని? ఆ పదాల్లో కంత Pathos ఎల్లావచ్చింది ఇప్పుడు? నాకంత Tragic గ వినపడ్డాయ్యేం అవి:

నెల్లాళ్ళైనా కాలేదు నీతో పరిచయమై. ఎంత గాఢంగ పెనవైచుకుంది! జన్మ జన్మాలనుంచీ ఇద్దరమూ కలిసి ప్రవహించామా విశ్వప్రేమలో.

నువ్వెళ్ళిపోయింది నిన్నరాత్రేకదూ? ఎన్నాళ్లో అయిపోయినట్టుంది! నా ఎడారి జీవితంలో ఒయాసెస్‌లాగ వచ్చావ్, మెరపులా మెరిసి మాయమయ్యావ్. "మళ్ళీవస్తాను" అని అన్నావుగాని ఎన్నాళ్ళకో! తిరిగివచ్చినా ఇప్పటల్లా వస్తావా! ఎల్లావస్తేమాత్రం ఏం? నీతత్వ ఏం మారుతుందా!

ఇప్పట్లా నువ్వురాలేకపోయినా, నీతత్వం ఏమీ మారకపోయినా నా జీవితం భగ్నంఅయితీరుతుంది. ఇంకా అవడమేమిటి! అప్పుడే అయిపోయింది!

లోకంలో నాకు తెలిసినవన్నీ భగ్నమైనవే· చివరికి ఈ ప్రేమకూడ అదే అవుతుంది! అన్నిటికీ ఆధారమైన జీవితమే భగ్నమైనప్పుడు తక్కినవో లెక్కా!

అప్పటికీ ఈ భగ్నజీవికి ఆనందమే. ఏమీ అంటే బాధపడిందికి ఓ హృదయం వుందికనుక!

నాది లోకంలాగు.

"వలపుతీపిఎరుగని వట్టి రాతిగుండె"కాదు; లోకంలాగు నాకు ఏన్నో నాల్కలులేవు. వున్న ఒక్కదాన్నీ దూషించను.

నాకు తెలుసు నువ్వు నాకు అందవవి అందని వ్వరని.ఎందుకా అంటే ఎవరికీతెలీదు. తెలిసీకూడ ఎందుకుబాధపడ్తావు అంటుందిలోకం. ఆ ప్రేమలతను నా హృదయంనుంచి తృంచేసికోలేను. ఏమీ అంటే,

"వలపెరుంగక బ్రతికి
కులికి మురిసేకంటె,
వలచివిఫలమ్మొంది
విలంపిపమేలురా!"

జబ్బులో బాధపడ్తోవుంటే ఓ నాడు రాత్రి వచ్చావు నువ్వు చూపుల్తో పలవరించుకున్నాం. అంతే! అప్పట్నుంచీ మెరుపు ఉరుముల్లా ఇల్లంతా నాట్యంచేశాం.

అందరొచ్చారాపెళ్ళికి! అందరు తిరుగుతున్నారా! వీధుల్లో! అందర్లోకి నన్నాకర్షించింది నువ్వే! మరి నీలో ఏం ప్రత్యేకతవుంది అని తరిచి ప్రశ్నిస్తే నే చెప్పలేను.

నా హృద్వీణలో ఏవో తంత్రుల్ని మీటావు ఆ ఒక్కచూపుతో! అని ప్రకృతి ప్రశాంత సంగీతాలతో సృతికలిపి నా బాధకి శాంతిని పాడాయి. 'హాయ్!' అంది హృంయం. ఆ సంగీతసృతులు నా హృదయంలో స్మృతిపథంలో, ఈనాటికీ నాట్యం చేస్తోనే వున్నై ఎప్పటికీ వుంటై.

ఈ స్మృతి సృతులే ఇప్పుడు హాయికి బదులుగ మృతబాధని కలిగిస్తున్నై!

మరేమిటో! మనిద్దరి స్నేహబంధం ఎల్లాంటిదో! లోకంలో తక్కినవారి మీదవుండే స్నేహభావం, నీమీదవున్న స్నేహభావం,—రెండూ వేరు ఒకటికావు? నీమీదవున్న స్నేహాన్నే ప్రేమ అంటాను. ఈ ప్రేమనే ఇంకోరిమీద నిలపలేను,—ఎంత ప్రయత్నించినా! నిన్నుకాక ఇంకెవర్నన్నా జీవితమంతా నీడగా వుంచుకోవాలని ఆ 'దేముడే' ఫీట్ నిర్ణయిస్తే, నా హృదయానికి ఆ శక్తిలేదు! ఇదే ఆశ్చర్యం. ఎందుకు చూపలేను ఆ ప్రేమను ఇంకోరిమీద! నీకూ నా ప్రేమకు ఏం స్నేహం!

"నల్లపాపల నదుల్లోను
నవ్వుతోన్న జీవజ్యోతి,
నీ
నుదుటి మధ్యాన
కుంకుమ రేఖయై,
నాట్యమాడింది!"

ఆ మసకచీకట్లో, ఆ కుంకుమరేఖనీ, కళ్ళల్లో ఆ జ్యోతినీ చూస్తూ నా హృదయాన్నే అర్పించాను. హృదయంతోపాటు ఇంకేమిచ్చానా అనేదే సంశయం, చలంగారే చెప్పలేకపొయ్యారు! నేనేపాటి! అందుకే కామోసు ఇంకెవ్వరికీ నీ కిచ్చింది ఇవ్వలేకపోతున్నాను. నీమీద నాకున్న గౌరవం ఇంకెవ్వరిమీదా చూపలేకపోతున్నాను,

నువ్వున్నన్నాళ్ళూ ఇల్లంతా నవ్వుల్తో, పాటల్తో నాట్యంచేసేదా! చిన్నపోయింది ఇల్లు. నాకేకాదు అందరికీ కష్టంగా వుంది!

ఇంటినిండా దీపాలు వెలుగుతున్నా ఇల్లు చీకటిగానే వుంది!—నా కళ్ళకి! ఇంటిని మింగే అంత మనుష్యులున్నా ఇల్లు శూన్యంగానే వుంది,

ఇల్లూ, పెరడూ! కుర్చీ, స్టాండూ; అద్దం, దువ్వెనా: కప్పులు, భరిణా; బావురుమని ఎవరికీ వినబడకుండా ఏడుస్తున్నై నాతోపాటు!

శోకాకీ, అ—కీ, కష్టంగ లేదుకాని, నువ్వు లేకపోవడమే ఎంతో ఇష్టంగ వుంది! ఎందుకా! నువ్వూ, నేనూ, కలిసి తిరుగుతే అతనికేదో భయం! బాధ! ఇప్పుడల్లాంటి దేమీ లేదుకనుక హాయిగ గుఱ్ఱులు కొట్టొచ్చు:

బ్రతుకంతా పాటలుపాడే నిన్ను చూడగానే శోకాముఖం మూడుమూళ్ళు పొడిగించి మూగిసై వూరుకుంది! దాన్నడిగేవారే లేరు పాపం! ఇప్పుడు మాత్రం నాక్కాలావా! ఎప్పుడూవద్దు! దాన్నెవరూ అడక్కపోయినా, నువ్వు లేదనేదానికి నంతోషం. ఎందుకూ అంటావా; ఎందుకూ ఏమిటి! ఓర్వలేనితనం శోకాకికూడ! ఇప్పుడు తను నిర్భయంగా కేకలెయ్యొచ్చు కద అని ధైర్యం!!

వి—పాపం! నేనున్న చోట్లల్లా తిరుగుతూ, అన్న మాట్లన్నిటికీ నవ్వుతూ వుంటుంది! ఆమె అంటే నా కసహ్యం కాదుగాని, అంతిష్టం ఎం

దుకో నాకు తెలీదు. అవును నిజమే! ప్రకృతిలో వికసించిన ఎన్నో కుసుమాల్లో ఆమెకూడ ఒకటి! ఈ కుసుమానికి వాసనలు లేవని కాదు,— నా హృదయాన్ని పరిమళించడం లేదు అని!

కొండల్లోకి పొయ్యాడు సూర్యుడు. నిత్యం జరుగుతోందే ఇది. ఐనా ఇవాళ నాగుండె ఎందుకో మండిపోయింది ఆ దృశ్యాన్ని చూస్తోవుంటే. ఆ క్రోధంలో, ఆవేదనలో, నా హృదయం!

చీకటి వీడిన దాదిగ
నను వీడకనా వెంటనడచివచ్చి.
నను నవ్వించి,
కవ్వించి,
లాలించి,
పాలించి;

అరరే!—
ఏమిటికిది
ఆరిపోతున్నావ్!
ఓ సూర్యుడా!
అని రోదించింది!
వెంటనే కదుల!
"పశ్చిమాశా మేఘ పటలాచలముల
ముదిప్రొద్దు రేపటియుదయమ్ము కొఱకు!"
అని మార్మోగాడు!

ఆ సంజకెంజాయి ఆకాశానికి, లోకానికి కాదు అనంత ప్రకృతికే నూత్న శోభల్ని, కాంతుల్ని, కలిగించింది. లోకంలోని చీకట్లని చంపే అరుణుడస్తమిస్తేనే గాని, ఈ కాంతిశోభలు వెలగలేవు!!

నవ్వుతూనే లేంచి ఉదయించాడు శశాంకుడు, సంజ చీకట్లను వెలిగిస్తూ. ఏదో మాటల్లో నేను చెప్పలేని మాధుర్యం, హాయిగ అనుభవించాను అదృశ్యం చూసి.

సూర్యాస్తమయానికి దుఃఖించనా, లేక చల్లని చంద్రుడు చల్లే చందనాల్నే అనుభవించనా! పోయిందానికి ఏడుస్తూ కూర్చుంటే వున్నదీ ఎగిరిపోదూ! ఎంతసేపు కూర్చుంటుంది వెన్నెల" అన్న అరుణమాటలు ఎక్కణ్నుంచో వినపడ్డాయి గుడిమెళ్ళో గంటల్లాగు!

వెన్నెల్ననుభవించాలని నా హృదయానికి ఆశక్తివుంది కాని, అందుకు శక్తిలేదు! ఎందుకో నీకు తెలుసుగా! ఐనా ఆ వెన్నెలే నన్ననుభవిస్తోంది!

సీషోర్‌న హోరుని వింటో, జాబిల్లిని చూస్తోవుంటే నా హృదయాన్ని తియ్యనిమంటలు తాగాయి. మానవ హృదయం మధుకీల సుమీ!

రాబందొకటి ఆకాశాన జాబిల్లితోపాటు తిరుగుతూ నన్ను జోకొట్టింది.

జాబిల్లికీ,
రాబందుకీ,
వుంది కాని
లోకం పిల్లికి
లేదు జాలి!

వెన్నెల కుసుమాన్ని, అందాల భరిణనీ చూడంగానే తన నలంకరించాలని అభిలషిస్తుంది. మానవ హృదయం. తన జీవితమంతా ఆ సువాసనల్లో, ఆరేఖల్లో, అంతరించిపోవాలని ఆశపడ్తుంది. ఈ కుసుమం, అభరిణ, ధూళిలో మిళితమైపోతే పొంగి పొర్లి రోదిస్తుంది. ఆవేదనతో ఎద బద్దలవుతుంది, ఆ కుసుమం, అభరిణ తన గృహాన్నలంకరించనప్పుడు కృంగిపోతుంది. హృదయం: కుమిలిపోతుంది! అప్పటికీ ఆ ప్రేమను మాత్రం మాద్చదు! వాద్చదు! తనజీవితాన్ని మాత్రం అబాధ పీడ్చేస్తో వుంటుంది. కాల్చేస్తుంది కూడ!

ఆ కుసుమం, అభరిణకోసానికి జీవిత సర్వస్వమూ అర్పిస్తాడు. ఇంత త్యాగం ఎందుకూ అంటే స్వార్థం కోసానికే! ఇదే ఆశ్చర్యం! అంతటిఉన్నతమైన స్వర్గోద్యానంలో వికసించే ప్రేమకుసుమం కూడ స్వార్థానికేనా! నేను కోరినా ఆ కుసుమం ఇంకోరి ఇంట్లో మెరుస్తే నాహృదయం అశాంతిలో ఎందుకు కాలిపోతుంది! స్వార్థమేకదూ! ఓర్వలేనితనమేకదూ! మరి ఈ జీవినవ్వలేదు! అల్లా వాడిపోవలసిందే! ఆ కుసుమం ఏ ఇంట్లో మెరుస్తే అక్కడ వెలుగురేఖల్ని, వాసనల్ని వెదజల్లుతూ వుంటుంది, వున్న నాలుగు నిమిషాలూ నవ్వుతుంది. అంత నవ్వుతూన్నా ఆ నవ్వులలో ఏదో తీరని వేదన వుందేమో అని జాలిపడి చేసేది లేక బాధపడ్తుంది గుండె! వువ్వెన్నెంత నలిపేసినా నవ్వుతునేవుంటైకదూ,— సువాసనల్ని జల్లుతూ!!

నువ్వున్నప్పుడే కటక్ వెళ్ళాను, కాని అక్కడి సంగతులేవి—చెప్పలేదునీకు. ఇద్దరూ కలిసి వుండగ చూసి మళ్ళీ ఆ—ఏమంటాడో అన్న భయంతో! అతనంటే నాకు భయంలేదు కాని అనవసరంగ అతనికి బాధకలిగించి క్రోధం తెప్పించడమెందుకు!ఏదో Sentimental పోనిద్దూ!

కటక్‌లో అన్నీ colleges, మల్లెపువ్వులన్నీ తెల్లగ వుంటైగాని నిర్మలంగ వుండవు! పరిమళాల్ని పాడవు! పిల్లలు పాలిటిక్స్‌లో లైఫ్‌నిస్పెండ్ చేస్తారేగాని, మరేమీ అక్కర్లేదు వాళ్ళకి. అక్కడక్కడా Oldpalaces; ఇంటింటా cold rasagullas.

"చిత్రగుప్త" తప్పితే మరే పత్రికా చూడలేదు అక్కడి తెలుగుసోదరులు.

సన్నగా, పొడగ్గా, సిల్కులాల్చీ వేసుకుని బీడీ పీలుస్తున్న ఓ అతను కళ్ళద్దాల్లోంచి నన్ను చూశాడు. ఎవరు ముందుమాట్లాడామో నాకు జ్ఞాపకంలేదు కాని, ఇద్దరమూ మిత్రులమయ్యాం. అతనికి నువ్వు తెలుసునట! అందుకే నాకు మరింత దగ్గరయ్యాడు అతను! నీ అందాన్ని మెచ్చుకుంటూ ఎంతో చెప్పాడు ,నాకు నవ్వువచ్చింది! అసూయా కలిగింది. రెండిట్నీ నెట్టేసి, గౌరవం, హృదయసౌధాన్ని ఆక్రమించుకుంది.

ఇంట్లో అందరితోపాటు ఆతనికి మసూచిక మొచ్చిందిట! ప్రాణంమీదికివస్తై భయపడి చివరిసారి సోదరిని చూసిపోదమని పంకజని—నీనేస్తమట!—రమ్మని రాశాడు. గుమ్మంలో ఆమెకాలు వెలగ్గానే, మసూచికం మాయమయింది. కాని ఏం కర్మమో!' అందరిరోగమూ, బాధా, ఆ యవ్వన కుసుమంలో క్రిక్కిరిసిపోయింది! పాపం నలిపేసింది! అప్పటికీ నవ్వుతూనే రాలిపోయింది ఆమె!! పెళ్ళైందిటకదూ ఆ కుసుమానికి! ఆనాఘ్రాంతగానే ఆరిపోయిందిట జీవితం! ఆమె జీవితంలో ఆశాంతిగాని ఆవేదనగాని అనుభవించలేదట! విశ్వవేదనలో ఆనందమయకుసుమాన్ని చూడలేక, మృత్యువు తృంచేసింది! పాపం! ఆ భగవత్—పోరంబోకులాగ అగుపిస్తాడు గానీ!—అతని గుండెని శోకం ఎంత పీకేసింది! ఆమెను రమ్మని కోరింది అతనేనట—మృత్యుస్వరూపంలో! ఆనాడు చెట్టునున్న మల్లిపువ్వుని కోసి, వాసనన్న

చూడక, ఇసక ఎండలో కాలితో నలిపేస్తూ, పెద్ద నవ్వు నవ్వాను, ఒంటరిగ! ఎందుకో।

బీడీ వుంటేనే గాని భగవత్ కలం, కాలు, కన్నూ కదలవు! బీడీతోనే లోకంలోని శోకాల్ని పీల్చేస్తూ వుంటాడు అతను. అందరూ ఇంతేకన। కొందరు పొగల్తో దుఃఖాల్ని పీల్చేస్తో వుంటే,— కన్నీరుగ తాగుతారు మరికొందరు! రెండూ చేత కానివారు చీట్ల పేకల్తో కాలాన్నీ, శోకాన్నీ కాల్చేస్తూ వుంటారు! అదృష్టవంతులు ఈ అభాగ్య జీవులు।!

అందరూ కలిసి తిరుగుతూ వుంటారు। పలక రించుకుంటారు। ఒక్కరూ ఒడ్డుదాటి ఎద లోపలికి పోరు, పోతే,—ఆరని చిచ్చు, తీరని వేదన। ఆశ్చర్యాల్లోకల్లా ఆశ్చర్యం ఇదే।

కొంచెం ధైర్యంచేసి ఇంకో హృదయాన్ని, మన హృదయ నేత్రాలతో చూస్తే, ఆ పేజీల్లో కనిపించేవి రక్తాకారాలు; ఆ హృద్వీణలో వినిపించేవి భగ్నస్వరాలు! పతిహృదయం ఎంతో బరువుతో కృంగిపోయివుంటుంది। పైకిమాత్రం ఏమీ అగుపించదు! అంతా అణిచేసికుంటారు! లోకంలో అన్నిటికన్నా బరువైనదీ, ప్రియమైనదీ, మధురమైనదీ, శోకమే।

నాకవనంలో:

(1) శవాలసౌధం; (2) ఆరనిప్పులు,
వుంది:— బలం
కాని లేదు।
(3) తెగినచెప్పులు భావాలరథం;
తీరని తప్పులు; తెగని చెప్పులు,
(4) టీకస్‌సిప్పులు సీషోర్ దిప్పలు;
(5) నక్కలు (6) చక్కని (7) బల్లలు,
కుక్కలు, చుక్కలు పిల్లలు,
రాంబందులూ; రాకాసులూ;
బొద్దింకలూ;
(8) కోయిల
ప్రేయసీ
ప్రేమలేఖలూ;
9, ఆడని పువ్వులు, (10) మాడిన అన్నం,
ఏడుపు నవ్వులు; ఉడకని బియ్యం;
నాట్యం చేస్తాయి।।।

ఎందుకూ అని పశ్నిస్తోందిలోకం। అనే పశ్న నిన్నడుగుతున్నా నేను। మరి నువ్వేం చెప్తావో।

ఇంకా ఏం రాయమంటావ్।

? !!
!! ?
కలం వరం
లో లో
సిరా తులం
ఏం ఏం
లాభం చెయ్యం
!! ?
? !!

లేఖని ముగిస్తూవుంటే టేబిల్‌మీద కవర్ వుంచి వెళ్ళిపోయింది వి—! ఇవాళ ఎంత Modestగవుంది। ఏమో! ఏం మీరందరూ వదిలాసారా ఆమెను ఫీలౌతోంది. జాలిపడటం కన్న ఏంచెయ్యగలను నేను, ఆమెనే—।

ఆదో పెద్ద problem వీ।
విప్పిచూశాను కవరే।
వీసెడు కిస్సెసూ,
నేరెడు కన్నీరూ,
పణం నవ్వులూ,
పదిపదుల పువ్వులూ.

కావాలట—కి। ఎక్కడతేను। ఎల్లా పంపను, నవ్వుతున్నాన అతనిరిక్వేస్ట్ చూసి। ఏదో ?— పోనిద్దూ। ఎన్నో ఇలాంటి జీవులు।

"కన్నీటి కలం."

**P. S.** లేఖని రాస్తున్నంత సేపూ నాన్నగారు కేకలు వేస్తూనే వున్నారు. అమ్మవచ్చి రాత్రి పన్నెండింటిదాకా రాతేమిటి, నువ్వా పిచ్చెత్తిపోతావ్ అని వెళ్ళిపోయింది.

అర్థంలేని నవ్వు నవ్వాను ప్రత్యుత్తరంగ।





ఇందులో రసవిషాదులు చేర్పక కస్తూరి బంగారు. హిమాలయ పర్వత వనమూలికలతోగొప్ప యోగీశ్వరు ద్రహివలద్దంముసలి తనము లోకములో లేకుండజేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి, ఈ మహా యోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు. లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసుచేతుము. అరగంటలో వీర్యమును రాయివలెచేసి ఉల్లాసము కలింగించును. వీటికంటె దీనిముందు వేరు వెలగల మందులైనను గవ్వకైన పనికిరావు. చూచెదరేల కార్డువ్రాయుడు. ఆలసింపకుడు. క్యాట్లాగు ఇనాం.

60 మాత్రలు 5 రూ. సాంపిలు 30 మాత్రలు 3 రూ.

డాక్టర్ ఎ. యస్. మూర్తి, చికాకోల్.